న్యూస్-9®
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com



సోమవారం 17 నవంబర్ 2025 పేజీలు: 5

# తెలంగాణ జిల్లాల అనుబంధం

## ప్రమాద బీమా పథకం అమలులో దేశానికి ఆదర్శం

**సింగరేణి కోటి రూపాయల బీమా చెక్కుల పంపిణీ**

**సీఎండీ ఎన్. బాలరాం, ఐ ఆర్ ఎస్**

**తేనెటీగల పెంపకం ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలి: సీఎండీ**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో నవంబర్ 16(న్యూస్-9)**

రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు సింగరేణి సంస్థ అమలు చేస్తున్న కోటి రూపాయల ప్రమాద బీమా పథకం ఇప్పుడు దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తోందని సంస్థ సీఎండీ ఎన్. బాలరాం, ఐఆర్ఎస్ అన్నారు.ఆదివారం సింగరేణి ప్రధాన కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ఇటీవల ప్రమాదాల్లో మృతిచెందిన కొత్తగూడెం ఏరియాకు చెందిన మహ్మద్ అబ్దుల్ అజీమ్ కుటుంబానికి 1 కోటి, బట్టు రాజేశ్వరరావు కుటుంబానికి 40 లక్షల ప్రమాద బీమా చెక్కులను సీఎండీ అందజేశారు.అజీమ్ 25.02.2025న ఖమ్మంలో జరిగిన ప్రమాదంలో, రాజేశ్వరరావు 02.02.2024న రైలుప్రమాదంలో మృతి చెందగా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్పొరేట్ సాలరీ అకౌంట్ ద్వారా ఈ బీమా వర్తించిందని తెలిపారు.

సీఎండీ మాట్లాడుతూ దేశంలోని ఇతర ఏ ప్రభుత్వ సంస్థల్లో లేని విధంగా, సింగరేణి తొలిసారిగా బ్యాంకులతో చర్చించి 1.25 కోట్లు వరకు ప్రమాద బీమా అమలు చేసింది.

ఈ పథకాన్ని చూసి అసోం, ఉత్తరప్రదేశ్, కోల్ ఇండియా వంటి సంస్థలూ ఇదే విధానాన్ని అమలు చేస్తున్నాయి.కాంట్రాక్ట్ కార్మికులకు కూడా 40 లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు.

మహిళల ఆర్థిక సాధికారతకు తేనెటీగల పెంపక శిక్షణ

సి ఎస్ ఆర్ కార్యక్రమం కింద, మనబ్ కళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ, త్రిపుర సహకారంతో తేనెటీగల పెంపకం శిక్షణ పొందిన మహిళలు మొదటిసారిగా సేకరించిన తేనెను సీఎండీ ఎన్. బాలరాం ఆవిష్కరించారు.మహిళలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సింగరేణి కోట్లాది రూపాయల వ్యయంతో గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని, స్థానికులకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు ఉచిత శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,తేనెటీగల పెంపకం ద్వారా మహిళలు ఆదాయాన్ని పెంచుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు.

కార్యక్రమంలో పాల్గొన్నవారు డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ %ಆ% ప్లానింగ్) కే. వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (పా) గౌతమ్ పోట్రు, ఎస్ బి ఐ రీజనల్ మేనేజర్ సత్యనారాయణ, కొత్తగూడెం ఏరియా జీఎం ఎం. షాలేం రాజు, వెల్ఫేర్ %ಆ% సి ఎస్ ఆర్ జీఎం జి.వి. కిరణ్ కుమార్, ఈఈ సెల్ ఏజేఎం మురళీధర్ రావు, గుర్తింపు సంఘ నాయకులు, మాజీ ఉద్యోగుల కుటుంబ సభ్యులు, తేనెటీగల పెంపక దారులు తదితరులు పాల్గొన్నారు.

# తమ్ముడి ప్రేమకు అన్న బలి

**- ఎల్లంపల్లి ప్రేమ కథలో విషాదం.. ఉద్రిక్తత**

**- అటవీ ప్రాంతంలోరాజశేఖర్ దారుణ హత్య**





**న్యూస్ 9, షాద్ నగర్:**

తమ్ముడి ప్రేమ అన్నను బలి తీసుకుంది. తమ్ముడి ప్రేమ వివాహం అన్నకు యమ పాషంగా మారింది. తమ పరువు పోతుందని అకస్తో అభం శుభం తెలియని అన్నప్రాణాన్ని తీసింది. అల్లారు ముద్దుగా పెంచుకున్న తన కూతురిని ఓ యువకుడు ప్రేమించి పెళ్లి చేసుకున్నా డన్న ఆగ్రహంతో ఆ ఆ యువతి తండ్రి యువకుడి అన్నను కిడ్నాప్ చేసి దారుణంగా హత్య చేశాడు యువతి తండ్రి. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూఖ్ నగర్ మం డలం ఎల్లంపల్లి గ్రామానికి చెందిన ఎర్ర రాజశేఖర్ తమ్ముడు చంద్రశేఖర్ గ్రామానికి చెందిన ఓ అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. ప్రేమ వివాహం ఇష్టం లేని యువతి తం డ్రి వెంకటేశ్ కొంతమందితో కలిసి అతని సోదరుడు ఎర్ర రాజశేఖర్ ను కోపం పెంచు కున్నాడు. రెండు రోజుల క్రితం గ్రామ శివారులో అతడిని సృహ తప్పేలా కొట్టికాళ్లు చేతులు కట్టి మహబూబ్నగర్ జిల్లా నవాబుపేట శివారులో అటవీ ప్రాంతానికి తీసుకువెళ్లి సజీవ దహనం చేశారు. ఈ ప్రేమ వ్యవహారంతో ఏమాత్రం సంబంధం లేకపోయినప్పటికీ ఆ యువకుడిని దారుణంగా హతమార్చడం తో ఎల్లంపల్లి గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత వాతా వరణం చోటుచేసుకుంది. ఈ వ్యవహారం షాద్ నగర్ పరిధిలో సంచలనం సృష్టించింది. మరణించిన రాజశేఖర్ గ్రామానికి చెందిన దళిత ఎర్ర మల్లేష్ కుమారుడు. మల్లేష్ కు నలుగురు కుమారులలో మూడో కుమారుడు మృతుడు రాజశేఖర్. నాలుగో కుమారుడు చంద్రశేఖర్. దళిత కుటుంబానికి చెందిన చంద్రశేఖర్ యాదవ కుటుంబానికి చెందిన ఓ యువతిని ప్రేమించి పెళ్లి చేసుకోవడంతో గ్రామంలో ఇరు కుటుంబాల మధ్య గొడవ ముదిరి హత్యకు దారి తీసినట్టు చెబుతున్నారు. జరిగిన సంఘటనపై షాద్ నగర్, నవాబ్ పేట పోలీసులు కేసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృత దేహాన్ని శివ పంచనామా నిమిత్తం షాద్నగర్ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడిస్తామని షాద్నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ తెలిపారు.





# తాండూర్‌లో ఈ.ఎస్. ఐ. ఆసుపత్రిని ఏర్పాటు చేయాలి

## సీఐటీయూ నాయకుల డిమాండ్

**యాలాల.నవంబర్ 16 న్యూస్ 9:**

వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలో వెంటనే ఈ ఎస్ ఐ ఆసుపత్రి ని ఏర్పాటు చేయాలని సిఐటియూ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం సీఐటీయూ నాయకులు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశం లో సిఐటియూ నాయకులు మాట్లాడుతూ అనేక మంది జిల్లా లో కార్మికులు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులుకు ఈఎస్ఐ పేరు పైన డబ్బులు కట్ అవుతున్న ప్రభుత్వం నుండి కార్మికులకు కాంట్రాక్టు ఉద్యోగులకు ప్రమాదాలు జరిగిన అనారోగ్యానికి గురైన ఈఎస్ఐ ప్రభుత్వం హాస్పిటల్ లేకపోవడంతో వైద్య సేవలు అందుకో లేకపోతున్నారు. వికారాబాద్ జిల్లాలో డీసీఎల్ ఆఫీసును వెంటనే ఏర్పాటు చేయాలని కార్మికులకు కార్మిక సంఘాలు ఏర్పాటు చేసుకోవడానికి కార్మిక చట్టాలు అమలు చేస్తున్నారా లేదా యజమానులని జిల్లా డీసీఎల్ అధికారి లేకపోవడం వల్ల యజమానులు కార్మికులను ఇష్టానుసారంగా శ్రమను దోపిడీచేస్తున్నారని కార్మిక హక్కులని కాలరాస్తున్న పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. మరియు సిమెంటు ఫ్యాక్టరీలలో కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్న వారికి ఈఎస్ఐ ఆసుపత్రి వైద్య సేవలు అందుబాటు లేవని వెంటనే ఈ ఎస్ ఐ ఆసుపత్రిని తీసుకురావాలని డిమాండ్ చేశారు. వికారాబాద్ జిల్లా నుంచి తెలంగాణ రాష్ట్రానికి సీఎంగా ఉన్నా జిల్లాలో



కార్మికుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఈ.ఎస్. ఐ ఆసుపత్రి లేక, మరియు డిస్ట్రిక్ట్ లేబర్ ఆఫీసర్ లేక కాంట్రాక్టు ఔట్సో ర్సింగ్ ఉద్యోగులు కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని అన్నారు. అంతే కాకా కాంట్రాక్టు ఎ ఎన్ ఎం ల కు 2 నెలల జీతాలు పెండింగ్లో ఉన్నాయని జీతాలను వెంటనే చెల్లించాలని కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి బుస్స చంద్రయ్య, తాండూర్ డివిజన్ నాయకులు కృష్ణ, లక్ష్మణ్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# హలో మాల ఛలో ఢిల్లీని విజయవంతం చేయండి

## జాతీయ మాల మహా నాడు రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు చిట్టిమల్ల సమ్మయ్య

**ములుగు,నవంబర్ 16,న్యూస్ 9**

ములుగు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ములుగు నియోజకవర్గం ఇన్చార్జి జనగాం రవీందర్ అధ్యక్షతన, హలో మాల-చలో ఢిల్లీ పోగ్రాం కి ములుగు జిల్లా ఇంచార్జి రాష్ట్ర అధికార ప్రతినిధి నీరటి రాములు, రాష్ట్ర పోలీట్ బ్యూరో సభ్యుడు చిట్టిమల్ల సమ్మయ్య ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో నవంబర్ 26న రాజ్యాంగ హక్కుల సాధన కోసం ఛలో ఢిల్లీకి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. జాతీయ మాల మానాడు తెలంగాణ రాష్ట్ర పోలీస్ బ్యూరో సభ్యుడు చిట్టిమల్ల సమ్మయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆమోదంలోకి వచ్చిన రోజు నవంబర్ 26 రోజే ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద రాజ్యాంగ హక్కుల సాధన సభ జరపడం జరుగుతుందని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ దేశంలోని పౌరులకు హక్కులు మరియు దేశ ప్రజలందరికీ, ఓటు హక్కుతోనే ప్రజాస్వామ్యాన్ని ఏర్పరచుకునే అవకాశాన్ని కల్గించిన మహెూన్నత నాయకుడు బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచ దేశాలలోనే ఎక్కడ లేని విధంగా, మహిళలకు, పురుషులతో సమాణమైన హక్కులను కల్పించిన మహనీయుడు బాబా సాహెబ్ అంబేద్కర్ ఈ దేశానికి సుస్థిర మహెూత్తర రాజ్యాంగాన్ని అందిస్తే రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలైనా పాలకులు రాజ్యాంగ స్పూర్తిని దెబ్బతీసే విధంగా దళితులపై దాడులు వారి హక్కులకు భంగ%శీ% కల్పిస్తూ పాల్పడుతున్నారు. ఉదాహరణకి గౌరవ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గావాయ్ పై సుప్రీం కోర్ట్‌లోనే మతోన్మాద లాయర్ షూ విసరడం ఒక దేశ అత్యున్నత పదవిలో ఉన్న దళితులకే ఈ పరిస్థితి ఉంటే ఇక దేశంలో ఉన్న సామాన్య దళితుల పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవాలన్నారు. అదేవిధంగా మాల జాతికి ఏ సమస్య వచ్చినా వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ భద్రాచలం నుంచి హైదరాబాద్ వరకు చారిత్రా త్మకంగా సుమారు 1200 కిలోమీటర్ల మహా పాదయాత్ర చేసి ముగింపు రోజు 10 లక్షల మందితో మహాసభ జరిపి ఈ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తేవడం జరిగింది, అదేవిధంగా మొన్నటికి మొన్న మాలల, అనుబంధ కులాల విద్య ఉపాధి అవకాశాలను %+శీ%. 99 ద్వారా తీవ్రమైన అన్యాయం జరుగుతుంటే జీవో నెంబర్ 99 ని సవరించి రోస్టర్ విధానాన్ని సవరించాలని రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాల ముట్టడి కార్యక్రమం పెద్ద ఎత్తున జరిపి ఈ రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం జరిగింది. పై విధంగా మాలలకు మరియు దళితులకు ఏ సమస్య వచ్చినా అంబేద్కర్ వారసులుగా ముందుంటూ జాతీయ మాలమహానాడు రాష్ట్రస్థాయిలోనే కాదు ఢిల్లీ వీధుల్లో సైతం నిరసన కార్యక్రమాలు చేయాలని నిర్ణయించుకొని ఈ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని రాజ్యాంగ హక్కుల సాధన సభ ద్వారా పలు డిమాండ్స్ తో నవంబర్ 26వ తేదీన ఢిల్లీ జంతర్ మంతర్ లో నిర్వహించు కోవడం జరుగు తుంది, కాబట్టి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మాలలు,మాల అనుబంద కులాల మరియు దళిత నాయకులు, మేధావులు, విద్యార్థి నాయకులు,కార్యకర్తలు ,పెద్ద ఎత్తున ఢిల్లీకి తరలాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మాదరి రాంబాబు,జిల్లా నాయకులు కాళ్ళ రామకృష్ణ,తోగరు అశోక్, రఘు, దండ్రే శంకర్, ఊళ్లేరావు శ్రవణ్ కుమార్, మండల అధ్యక్షులు మంచాల నాగేంద్ర కుమార్,మండల నాయకులు కుక్కల నారాయణ, నారామల్ల సారంగపాని తదితరులు పాల్గొన్నారు.



# రంగారెడ్డి జిల్లాలో పరువు హత్య

మృతుడు రాజశేఖర్ కుటుంబ సభ్యులు భార్య వాణి అన్న శివప్రసాద్....




నా భర్తను అన్యాయంగా చంపేశారు..నా భర్త నన్ను దేవతల చూసుకున్నాడు.. ఈ లోకంలో నాకు నా భర్త తప్ప ఎవరూ లేరు. ఇప్పుడు నేను ఎలా బతకాలి నాకు న్యాయం చేసే వారెవరు. మా ట్లాడదామని బయటికి తీసుకువెళ్లి అత్యంత దారుణంగా చంపారు. తన తమ్ముడు చేసిన తప్పుకు నా భర్త బలి అయ్యాడు. నిన్నటి వరకు నా భర్త చనిపోయాడని నాకు తెలియదు. గుర్తుతెలియని డెడ్ బాడీ ఉందని చెబితే వచ్చి చూశాను అది నా బర్త డెడ్ బాడీ అని తెలిసింది. 12వ తేదీన నేను పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాను..నా భర్త చదువుకు ప్రధాన కారణం వెంకటేష్ మరియు వారి కుటుంబ సభ్యులు..గతంలో పెద్ద మనుషుల సమక్షంలో కూ ర్చొని మాట్లాడినప్పటికీ అమ్మాయే మా వాడికి ఫోన్ చేసింది. అందుకే చంద్రశేఖర్ అమ్మాయి తో కలిసి ఊరు విడిచిపెట్టి పోయాడు. తన తమ్ముడికి సహాయం చేసి ఉంటాడని అను మానంతో రాజశేఖర్‌ను దారుణంగా చంపారు..నా భర్తకు పట్టిన గతే వెంకటేష్ కి పట్టాలి.

# విద్యార్థులు సృజనాత్మకత వెలికితీత చిత్రలేఖన పోటీలు



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో నవంబర్ 16(న్యూస్-9)**

జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెం నందు 58వ జిల్లా గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మూడవరోజు చిత్రలేఖనము నిర్వర్తించాము విద్యార్థినిలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకుగాను వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు చిత్రలేఖన పోటీని నిర్వహించడం జరిగినది ఈ చిత్రలేఖన పోటీకి ముఖ్య అతిథి గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు చైర్మన్ మాట్లాడుతూ ఆధునిక సమాజంలో నేడు ఇంటర్నెట్లు సెల్ ఫోన్లు తో బిజీగా ఉన్న నేటి రోజులలో విద్యార్థులు గ్రంథాలయపైన మక్కువచూపడం ఎంతో ఆనందంగా ఉందని బాల్యతరం నుండి భావితరాల ల వరకు గ్రంథాలయాలను ఉపయోగించుకోవడం భవిష్యత్ తరాలకు పునాది అని ఈ వారం రోజులు పాటు జరిగే కార్యక్రమంలో పిల్లలు పాల్గొని వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకుగాను ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి వివిధ పాఠశాలలు పిల్లలను పాల్గొనే విధంగా ప్రోత్సహించాలని ఉపాధ్యాయులను కోరారు ఈ కార్యక్రమంలో సుమారు 200 పైగా విద్యార్థిని విద్యార్థులు వివిధ స్కూల నుంచి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆంథోనీ ప్రభాకర్ డ్రాయింగ్ టీచర్ అక్షయ్ స్కూల్ ప్రిన్సిపల్ విద్యార్థులు చిత్రించిన చిత్రపటాలను పర్యవేక్షణ చేశారు ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురులు జీ .మణి మృదుల మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు వారు ఇచ్చు ప్రోత్సాహాన్ని బట్టి ఈరోజు కార్యక్రమాల్లో పాల్గొనడానికి విద్యార్థుల ముందుకు వచ్చారని వారికి మా గ్రంథాలను తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు మధుబాబు రుక్మిణి జి సబిత ఇన్చార్జి అడ్మినిస్ట్రేషన్ జిహెచ్ఎం స్కూల్ చుంచుపల్లి, జి రమాదేవి ఇన్చార్జి హెచ్ఎం జిహెచ్ఎం బాబు క్యాంప్ హై స్కూల్ చుంచుపల్లి మండల్ తోపాటు తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాఠకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బీసీ న్యాయ సాధన దీక్షకు మద్దతు

**- 42శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్**

**- తాండూర్ నుంచి తరలివెళ్లిన నాయకులు**





**వికారాబాద్ జిల్లా న్యూస్ 9 బ్యూరో :**

తాండూరు బీసీలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ ఇందిరా పార్కు దర్నా చౌరస్తా వద్ద నిర్వహించిన బీసీ న్యాయ సాధన దీక్షకు తాండూరు బీసీ నేతలు మద్దతు తెలిపారు.బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ అధ్యక్షతన బీసీ సంఘం నాయకులు హైదరాబాద్ తరలివెళ్లారు. దీక్ష వద్ద బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్యతో పాటు నేతలను కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బీసీ సంఘం నాయకులు సయ్యద్ షకూర్ మాట్లాడుతూ బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసేంత వరకు ఎన్ని పోరాటాలు, ఉద్యమాలు అయినా చేస్తామని అన్నారు.

ఆర్. కృష్ణయ్య, కందుకూరి రాజ్ కుమార్ నాయకత్వంలో నిరంతరం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జీవైఎఫ్ అధ్యక్షులు విజయేందర్, విద్యావేత్త సాంబూరి చంద్రశేఖర్, బీసీ సంఘం యువనాయకులు రాంరెడ్డి, వినోద్, అఖిల్, ప్రశాంత్, వివేక్, పరమేష్, రాజేందర్, నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు ఆర్థిక సహాయం చేసిన కార్తీక్ రెడ్డి

**చేవెళ్ళ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు కూడా ఆర్థిక సహాయం**



**యాలాల... నవంబర్ 15.న్యూస్ 9**

చేవెళ్ల బస్సు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయి ఒంటరిగా మిగిలిన ఇద్దరు చిన్నారుల కోసం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ముందుకు వచ్చి ఉదారత చాటాడు.వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన బందెప్ప, లక్ష్మీ దంపతులు చేవెళ్ళ బస్సు ప్రమాదంలో మృతిచెందడంతో వారి కుమార్తెలైన భవానీ, శివలీల అనాథలయ్యారు. ఈ ఘటన వివరాలు చేవెళ్ల వాట్సాప్ గ్రూపులో రావడం తో రావడంతో చిన్నారుల పరిస్థితి అందరినీ కలిచివేసింది. ఈ పరిస్థితిని తెలుసుకున్న శనివారం కార్తీక్ రెడ్డి పిల్లల భవిష్యత్తు, చదువు, సంరక్షణ కోసం 2 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఆయన తరపున చేవెళ్ళ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు సహాయం అందజేశారు. ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు కూడా 68వేల 600 రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఇలాంటి మానవీయ స్పందన సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని ప్రజలు అభిప్రాయపడ్డారు. చిన్నారుల భవిష్యత్తుకై మరింత మంది ముందుకు రావాలని. పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పిలుపునిచ్చారు. వారిని కలిసి ఆర్థిక సహాయం అందజేసిన వారిలో రాఘవేందర్,మహేష్, శ్రీనివాస్, శ్రావణ్, పూర్ణచందర్, రాజు, మరియు గ్రామస్థులు మాజీ సర్పంచ్ శ్రీనివాస్, రవి తదితరులు ఉన్నారు.

# మెగా జాబ్ మేళా విజయవంతం



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో నవంబర్ 16(న్యూస్ -9)**

కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రత్యేక చొరవతో, సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించిన మెగా జాబ్ మేళా కారుణ్య ఉద్యోగ నియామకపత్రాల పంపిణీ కార్యక్రమం ఆదివారం ఘన విజయాన్ని సొంతం చేసుకుంది.ఉదయం నుంచే భారీ సంఖ్యలో నిరుద్యోగ యువత జాబ్‌మేళాకు హాజరై స్పందన వెల్లువలా అందించారు. నియోజకవర్గంలోని అన్ని నాలుగు మండలాల నుంచి 8,500 మందికి పైగా యువత ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోగా, వీరిలో 2,715 మందికి ఉద్యోగ అవకాశం లభించింది.విజయవంతంగా ఎం పికైన వారిలో 750 మందికి ఆ రోజు వెంటనే శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు గారి చేతుల మీదుగా ఉద్యోగ నియామకపత్రాలు అం దజేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మిగతా అభ్యర్థులకు త్వరలోనే నియామకపత్రాలు ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈ మహోన్నత కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సింగరేణి సీఎండీ ఎన్. బలరాం, డైరెక్టర్ (పా) గౌతంపోట్రు కు ఏఐటియుసి తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు ఏఐటియుసిఅధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య,ప్రధాన కార్యదర్శి కొరిమి రాజకుమార్,అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్యా,సెంట్రల్ కార్యదర్శి వంగ వెంకట్, బ్రాంచ్ కార్యదర్శులు వి. మల్లికార్జున్ రావు, రమణమూర్తి, సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జీ. వీరస్వామి,యూనియన్‌నాయకులు తదితరులు.

# పల్లె దావఖానకు ఫర్నిచర్ అందించిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**న్యూస్9 రాయపర్తి నవంబర్16**

మండలంలోని ఉకల్ గ్రామంలో పల్లె దావకాన సిబ్బంది వినతి మేరకు ఇటీవల వారికి ఇచ్చిన హామీ మేరకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఆరు కుర్చీలు ఒక టేబుల్ను అందించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, పి ఏ సి ఎస్ చైర్మన్ కుందూరు రామ్ చంద్రా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మాజీ ఎంపీపీ నాగపూరి రాంబాబు, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల రంగా రెడ్డి, కుందూరు యాదగిరి రెడ్డి, కృష్ణ మూర్తి అయ్యగారు, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి ఎండీ యూసఫ్, మండల పార్టీ నాయకులు సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చిలువేరు సాయి గౌడ్, చందు లక్ష్మన్, స్థానిక నాయకులు ఉపేందర్ రెడ్డి, పాము మనోహర్, సదా శ్రీనివాస్, పోలేపక బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చేయూత



**న్యూస్9 రాయపర్తి నవంబర్16**

మండలంలోని ఊకల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకురాలు గిద్దె భారతమ్మ అనారోగ్యంతో హాస్పిటల్లో చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మాజీ ఎంపీపీ లినాగపూరి రాంబాబు, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల రంగా రెడ్డి, కుందూరు యాదగిరి రెడ్డి, కృష్ణ మూర్తి అయ్యగారు, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి ఎండీ యూసఫ్, మండల పార్టీ నాయకులు సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చిలువేరు సాయి గౌడ్, చందు లక్ష్మన్, స్థానిక నాయకులు ఉపేందర్ రెడ్డి, పాము మనోహర్, సదా శ్రీనివాస్, పోలేపక బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులు అన్నింటా ముందుండాలి










## - ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

**ఇల్లందు,నవంబర్,16(న్యూస్-9):**

స్థానిక ఆర్యవైశ్య మహాసభ,వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం రొంపేడు సమీపంలోని మామిడితోటలో ఆర్యవైశ్యుల వనభోజన మహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ మహోత్సవం ఆర్యవైశ్యులకు ప్రభుత్వంఅండగాఉంటుందన్నారు.ఆర్యవైశ్యులు అన్నింటా ముందుండలన్నారు. చట్టసభలలో ఆర్యవైశ్యుల ప్రాతినిథ్యం పెరగాలని అన్నారు. ఆకాంక్షిం.వ్యాపారలతో పాటు ప్రజాక్షేత్రంలో కూడా ఆర్యవైశ్యు లు తమ ప్రభావాన్ని చూపించాలన్నారు. పిలుపునిచ్చారు. కుల సంఘా లలో సమైక్యత చాటడా నికి కార్తీక మాస వనభోజనాలు ఎంతో తోడ్పడ ుతాయని అన్నారు.ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అయన అన్నారు.ఇల్లందు పట్టణం,మండలాల నుండి ఆర్యవైశ్యులు వనభోజనాల కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భం గా పిల్లలకు,పెద్దలకు ఆట పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.ఆర్య వైశ్యులు తమ కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడిపారు.ముందుగా పూజా కార్యక్రమాలు నిర్వహించి ఉసిరి ఫలాలపై ఒత్తులు వెలిగించి భక్తి ప్రపత్తులతో కార్తీక సమారాధన చేశారు.కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి చంద్ర భాను, ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు,పట్టణ అధ్యక్షుడు అర్వపల్లి రాధాకృష్ణ,యువజన సంఘం అధ్యక్షులు నరేంద్రల అను,జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్,వాసవి క్లబ్ అధ్యక్షుడు భోనగిరి రవి కిరణ్,మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్,కండె రమేష్,తాటిపల్లి సుబ్బారావు,యెలుగూరి మధుబాబు, గందె సురేష్,సైఫా రాజశేఖర్,పుల్లూరు సతీష్,రామిడి శంకర్,భోనగిరి రమేష్,పసుమర్తి వాసు,కటకం బాలకృష్ణ,సత్యేందర్ తదితరులు పాల్గొన్నారు.

# యువత కలలు సాకారం చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం" ఎమ్మెల్యే సాంబశివరావు

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో నవంబర్ 16(న్యూస్-9)**





కార్పొరేట్ సామాజిక బాధ్యత (సి ఎస్ ఆర్) కార్యక్రమాల్లో భాగంగా సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో కొత్తగూడెం బస్టాండ్ సమీపంలోని క్లబ్ ఫంక్షన్ హాల్ మైదానంలో మెగా జాబ్ మేళాను ఆదివారం ఘనంగా నిర్వ హించారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను అందించాలన్న లక్ష్యంతో జరిగిన ఈ మేళాకు భారీగా అభ్యర్థులు హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సింగరేణి సంస్థ చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం (ఐఆర్ఎస్) హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా జిల్లా కలెక్టర్ జితీష్ వి. పటేల్ (ఐఎఎస్), జిల్లా ఎస్పీ రోహిత్ రాజు (ఐపీఎస్), సిం గరేణి డైరెక్టర్లు ఎల్.వి. సూర్యనారాయణ, కే. వెంకటేశ్వర్లు, గౌతమ్ పోట్రు (ఐఎఎస్), కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు, జిఎం (పర్సనల్) జి.వి. కిరణ్ కుమార్, ఎజెఎం మురళీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన అనంతరం అతిథులు జాబ్ మేళాలో ఏర్పాటు చేసిన వివిధ కంపెనీల స్టాల్స్‌ను ప్రారంభించారు.

**యువత కలలు సాకారం చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం" ఎమ్మెల్యే సాంబశివరావు**

ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ సింగరేణి సంస్థ సహ కారంతో ఈ స్థాయి జాబ్ మేళాను కొత్తగూడెంలో నిర్వహించటం అభినం దనీయమని చెప్పారు. ఈ కార్యక్రమం నిర్వహణకు సహకరించిన సి ఎం డి బలరాం ఐఆర్ఎస్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అలాగే నిరు ద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్య మని, రానున్న రోజుల్లో మరిన్ని ఉద్యోగ అవకాశాలను జిల్లాకు తీసుకువచ్చే దిశగా కృషి చేస్తున్నామని, స్థానిక అవకాశాలతో పాటు దేశ వ్యాప్తంగా ఉన్న అవకాశాలను కూడా యువత ఉపయోగించుకోవాలని సూచించారు.సి ఏం డి బలరాం ఐఆర్ఎస్ సింగరేణి సి ఏం డి ఎన్. బలరాం ఐఆర్ఎస్ మాట్లాడుతూ కొత్తగూడెం మెగా జాబ్ మేళా అద్భుతంగా ఆర్గనైజ్ చేసినందుకు ఎమ్మెల్యే సాంబశివరావును అభినందిం చారు. యువతపై మాట్లాడుతూ: ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని, ఉద్యోగం ద్వారా కుటుంబాలకు ఆర్థికాభివృద్ధి చేకూరుతుందని, రాష్ట్ర ప్రభుత్వ నేతృత్వంలో స్కిల్ యూనివర్సిటీ, రాజీవ్ యువ వికాసం వంటి పథకాల ద్వారా యువతకు నైపుణ్యాల పెంపు జరుగుతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం జి.వి. కోటిరెడ్డి, ఎజిఎం (సివిల్) సి.హెచ్. రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, కార్పొరేట్ ఏరియా అధికారులు, సింగరేణి ఉద్యోగులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యుడు ఫకృద్దీన్‌ని అభినందించిన ఎస్సై శ్రీకాంత్ గౌడ్



**ఖమ్మం కామేపల్లి నవంబర్ 16 న్యూస్ నైన్ ఖమ్మం**

సైబర్ నేరాలపై హైదరాబాద్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో ట్రైనింగ్ పొందిన కామేపల్లి పింజరమడుగు గ్రామీణ వైద్యులు ఫకృద్దీన్‌ని అభినందించిన కామేపల్లి శ్రీకాంత్ గౌడ్ ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు బందెల నాగేశ్వరావు,ఉపాధ్యక్షులు రాము ప్రధాన కార్యదర్శి మహబూబ్ రెడ్డి స్వామి గారు ప్రచార కార్యదర్శి రమేష్ కోశాధికారి అప్పారావు జిల్లా ఎగ్జికటివ్ లక్ష మన చారి సుందరరావు అమృతరావు బాబురావు ఇమామ్ సూపర్ అప్పారావు శ్రీనివాస్ ఉపేందర్ రమేష్ రాధాకృష్ణ అదాం రాంబాబు నరసింహారావు జక్టిపల్లి శ్రీను మనోజ్ వెంకన్న సతీష్ కొండల్ నాగ రాంబాబు వీరన్న రామకృష్ణ కవిత రవి తరుణ్ తదితరులు పాల్గొన్నారు .

# సోలార్ ప్రాజెక్ట్ ను ప్రారంబించిన సింగరేణి సి అండ్ ఎండి.బలరాం..



**ఇల్లందు,నవంబర్, 16(న్యూస్-9):**

సింగరేణి ఇల్లందు ఏరియాలోని టేకులపల్లి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన 150 కిలోవాట్ల రూఫ్‌టాప్ ఆన్‌గ్రిడ్ సోలార్ ప్రాజెక్టను ఆదివారం సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం నాయక్ ప్రారంభించారు.అనంతరం అయన రేగళ్లపాడు లైబ్రరీ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొని అక్కడ ప్రజలతో మాట్లాడారు.లైబ్రరీ పనులు త్వరగా జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు.అనంతరం ఏరియా జిఎం. కృష్ణయ్య తో సోలార్ ప్రాజెక్టకు సంబంధించిన సాంకేతిక అంశాలు, శక్తి ఆదా సామర్థ్యం, భవిష్యత్ విస్తరణ ప్రణాళికలపై విస్తృతంగా చర్చించారు.కార్యక్రమంలో జిఎం. ఫైనాన్స్ సుబ్బారావు,ఎస్వోటూ జిఎం.డి రామస్వామి, ఏరియా ఇంజనీర్ నరసింహారాజు,కెఓసి. పిఓ.గోవిందా రావు, డి.జి.యం (పర్సనల్) అజ్మీర తుకారాం,డి.జి.యం (సివిల్) రవికుమార్,డి.జి. యం.ఐఈడి. ప్రభాకర్,డి.జి.యం (వర్క్ షాప్) నాగరాజు,తదితర అధికారులు పాల్గొన్నారు.

# దారిలో ఇబ్బంది పడుతున్న దివ్యాంగులకు ధైర్యంగా తోడైన ట్రాఫిక్ ఎస్.ఐ ప్రవీణ్ కుమార్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో నవంబర్ 16 (న్యూస్-9)**



కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించిన జాబ్ మేళాలో విధి నిర్వహణ చేసి తిరుగు ప్రయాణంలో ఉన్న కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్.ఐ గడ్డం ప్రవీణ్ కుమార్ రోడ్డుపై నడవలేని ఇద్దరు దివ్యాంగులు ఇబ్బందిగా ఉన్నట్లు గమనించారు. వెం టనే స్పందించిన ఆయన, తన సిబ్బంది పాషా సహాయంతో ఆటోను ఏర్పాటు చేసి, దివ్యాంగుల ఆరోగ్యం, అవసరాలను ఆరా తీసి, వారికి సహాయంగా ఆటోలో ఎక్కించి కొత్తగూడెం బస్టాండ్ వరకు సురక్షితంగా పంపించారు.

దివ్యాంగుల పట్ల చూపిన ఈ మానవీయత, సేవాభావం ప్రజ లను ఆకట్టుకుంది. అక్కడ ఉన్న ప్రతి ఒక్కరు ఎస్.ఐ ప్రవీణ్ కుమార్ స్పందన, సేవను ప్రశంసించారు. పోలీస్ వ్యవస్థపై నమ్మకాన్ని పెంచే ఈ తరహా సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి.

# రోడ్డు అడిగితే కేసులా..?

**- అధికార, ప్రతిపక్షాల షాకింగ్ డ్రామా!**

**- బీజేపీ వత్తాసుతో సామాన్యులపై తూటాలు!**

**- ప్రజల నిరసనపై ప్రతిపక్షం 'పిర్యాదు'**








**తాండూరు న్యూస్ 9:**
కనీస వసతి అయిన రోడ్డు కోసం నిరసన తెలిపిన సామాన్య ప్రజలపై కేసుల కత్తి ఝుళిపించడం స్థానికంగా పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ దారుణానికి ప్రతిపక్ష పార్టీ బీజేపీ వత్తాసు పలకడం, ప్రజలను ప్రశ్నించకుండా నిరసనకారులపై కేసులుపెట్టాలనిడిమాండ్‌చేయడం గమనార్హం.

**ప్రజలను పట్టించుకోని పాలన!**

గత కొంతకాలంగా 7వ నెంబర్ వార్డు రాయల్ కాట దగ్గర ప్రజలు తమ ప్రాంతంలో రోడ్డు దుస్థితిపై స్థానిక నాయకులను, ఎమ్మెల్యేను వేడుకుంటున్నారు. ఎన్ని వినతులు ఇచ్చినా పాలకపక్షం ప్రజల మాటను పెడచెవిన పెట్టడంతో, విసిగి వేసారిన ప్రజలు ఆఖరి అస్త్రంగా వినూత్న నిరసనకు దిగారు. "ప్రజల మాట వినడం లేదు, రోడ్డు వేయడం లేదు" అంటూ ఆ వార్డు ప్రజలు స్వయంగా రోడ్డును పాక్షికంగా జేసీబీ తో తవ్వి, తమ ఆవేదనను తెలియజేశారు. ఇది కేవలం తమ కష్టాన్ని, ఇబ్బందిని అధికార యంత్రాంగానికి తెలియజేయడానికి చేసిన నిరసన మాత్రమే.

**అధికార పార్టీకి ప్రతిపక్ష బీజేపీ వత్తాసు**


రోడ్డు అడిగితే కేసులు పెట్టాలని డిమాండ్ చెయ్యడం విడ్డురం అని స్థానికులు అగ్రహిస్తున్నారు. సాధారణంగా ప్రతిపక్షం అంటే ప్రజల తరపున నిలబడి, అధికార పార్టీని ప్రశ్నించాలి. కానీ ఇక్కడ ఊహించని పరిణామం చోటు చేసుకుంది. ప్రధాన ప్రతిపక్షమైన భారతీయ జనతా పార్టీ నాయకులు, ప్రజల నిరసనను అడ్డుకునేందుకు రంగంలోకి దిగారు.

ప్రతిపక్షంలో ఉండి, ప్రజల సమస్యను ప్రశ్నించడం మానేసి, సామాన్య ప్రజలు రోడ్డు తవ్వి నిరసన తెలిపినందుకు వారిపై కేసులు నమోదు చేయాలని స్థానిక బీజేపీ నాయకులు పోలీసులను, అధికార పార్టీని డిమాండ్ చేశారు.

**దింతో ప్రజలు అగ్రహానికి గురవుతున్నారు.**

"ప్రతిపక్షం అంటే మా సమస్య తీర్చమని అడగాలి, మా తరపున నిలబడాలి కానీ, రోడ్డు వేయమని అడిగినందుకే కేసులా? అధికార పార్టీకి వత్తాసు పలుకుతూ మాపై కేసులు పెట్టాలని డిమాండ్ చేయడం సిగ్గుచేటు" అంటూ స్థానికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**ఎమ్మెల్యే హామీ ఇచ్చారు... కట్ చేస్తే కేసులు!**



ప్రజలు నిరసన చేపట్టిన సమయంలో, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి జోక్యం చేసుకుని, సమస్యను పరిష్కరిస్తామని, త్వరలోనే రోడ్డు వేయిస్తామని హామీ ఇచ్చారు. దీంతో శాంతించిన ప్రజలు తమ నిరసనను విరమించుకున్నారు. అయితే, రోడ్డు వేస్తామన్న హామీ పక్కన పెట్టి, కథ 'కట్ చేస్తే' పూర్తిగా మారిపోయింది. ప్రతిపక్షం ఇచ్చిన పిర్యాదు ఆధారంగా పోలీసులు పలువురు నిరసనకారులైన సామాన్య ప్రజలపై కేసులు నమోదు చేసినట్లు విశ్వసనీయ సమాచారం.తమ కష్టాన్ని ప్రభు త్వానికి తెలియజేసిన పౌరులపై కేసులు పెట్టడానికి ప్రతిపక్షం కారణం కావడం, రోడ్డు వేస్తామని హామీ ఇచ్చి కేసులు పెట్టడం... ప్రజాస్వామ్యం లో ప్రజల గొంతు నొక్కే కుట్రగా స్థానికులు ఆరోపిస్తున్నారు. "రోడ్డు అడిగితే కేసులు పెడతారా?" అంటూ ఆ ప్రాంత ప్రజలు అధికార, ప్రతిపక్ష పార్టీల ద్వంద్వ వైఖరిని తీవ్రంగా నిరసిస్తున్నారు.

# జెకె-5 ఓసి విస్తరణ పనులను వెంటనే ప్రారంభించండి

**-సింగరేణి సి అండ్ ఎండి కి వినతి పత్రం అందజేసిన ఐఎన్టీయూసీ నాయకులు..**



**ఇల్లందు,నవంబర్, 16(న్యూస్-9):**
సింగరేణి ఇల్లందు ఏరియాలోని టేకులపల్లి కాలనీలో సోలార్ ప్లాంట్ 150 కెవి ప్రారంభోత్సవానికి విచ్చేసిన సింగరేణి సి అండ్ ఎండి. ఎన్.బలరాం నాయక్ ను ఐఎన్టియుసి ఏరియా ఉపాధ్యక్షుడు జే. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ నాయకులు మాట్లాడుతూ జెకె-5 ఓసి విస్తరణ పనులను వెంటనే ప్రారంభించాలని కోరుతూ వినతి పత్రం అందజేసినట్లు వారు తెలిపారు. సానుకూలంగా స్పందించిన సి అండ్ ఎండి వచ్చే ఏడాది జనవరి లేదా ఫిబ్రవరిలో ప్రారంభిస్తామని భరోసా ఇచ్చినట్లు వారు తెలిపారు.కార్యక్రమంలో ఐఎన్టీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ భూక్య నాగేశ్వరరావు, ఆర్గనైజ్ సెక్రెటరీ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఏ టెక్నాలజీ లేని నాడే ఇంజనీర్లుగా వెలసిల్లినది విశ్వబ్రాహ్మణులే

**ఏ డిగ్రీ పట్టాలు లేకపోయినా భవిష్యత్తును వర్ణించినది పోతులూరి వీర బ్రహ్మంగారే.. ఎమ్మెల్యే కూనం నేని**




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో నవంబర్ 16 (న్యూస్%-9)**
ఏ టెక్నాలజీ లేని నాడే ఇంజనీర్లుగా చలామణి అయినది ఒక్క విశ్వబ్రాహ్మణులు మాత్రమేనని ,అలాగే ఏ పట్టాలు డిగ్రీలు లేకుండానే ప్రపంచ భవిష్యత్తును వర్ణించి, కాలజ్ఞానాన్ని నేటి తరానికి అందించిన ఘనత పోతులూరి వీర బ్రహ్మం గారేనని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు కొనియాడారు. ఆదివారం లక్ష్మీదేవి పెల్లి మామిడి తోటలో జరిగిన విశ్వబ్రాహ్మణ కార్తిక వన సమారాధనలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కూనంనేని మాట్లాడుతూ ఏ డిగ్రీలు ,పీజీలు లేకుండానే ఆ రోజుల్లోనే గొప్ప గొప్ప శిల్పాలు, గొప్ప గొప్ప మేడలు, మిద్దెలు నిర్మించిన ఆనాటి ఇంజనీర్లుగా రూపొందిన ఘనత విశ్వబ్రాహ్మణులదే అన్నారు. భూమిపై హక్కులు లేని వర్గంగా, శ్రమ పెట్టుబడిగా పెట్టి వెనుకబడిన వర్గాలుగా మిగిలిపోయారని, ప్రభుత్వాలు మీ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. మీ హక్కుల సాధన కోసం కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడూ మీకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు . సిపిఐ శాసనసభ్యుడుగా మీకు నియోజకవర్గంలో ఏ కష్టం వచ్చినా నేను అందుబాటులో ఉంటానని, అలాగే విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీకి ఒక కమ్యూనిటీ హాల్ మంజూరు కి నా వంతు కృషి చేస్తానని సభాముఖంగా ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కందుకూరి శివప్రసాద్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మునిగడప వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ మునిగడప పద్మ, విశ్వబ్రాహ్మణ సంఘం కార్యదర్శి పొన్నూరు ప్రేమ చారి ,వేమన చారి, నవీన్ చారి ,అప్పారావు, నాయకులు కోదూరు నాగేశ్వరరావు ,చిట్టి మల్ల బ్రదర్స్ ,విజయగిరి శ్రీనివాస్ ,రామాచారి, మహిళలు విజయ గిరి రామ మరియు సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల చైతన్యం కోసం సప్త శక్తి సంగం

**శ్రీ సరస్వతి విద్యాపీఠం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు**



**వికారాబాద్ జిల్లా ,న్యూస్ 9**
మహిళా లోకంలో చైతన్యం పెంచే దిశగా సప్త శక్తి సంగం అనే పేరు తో శ్రీ సరస్వతి విద్యాపీఠం ఘనంగా వేడుకలను నిర్వహిస్తుంది ఇందులో భాగంగా ఆదివారం శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో మాజీ కౌన్సిలర్ నీరజ బాల్ రెడ్డి అధ్యక్షతన సప్త శక్తి సంగం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యవక్తాలుగా శ్రీమతి మాధురి, శ్రీలత రెడ్డి విచ్చేసి సప్త శక్తి సంగం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. విద్యా భారతి అఖిల భారతీయ శిక్ష సంస్థాన్ ద్వారా మహిళల యొక్క, మహిళల కొరకు ,మహిళల ద్వారా సప్త శక్తి సంగం పేరు తో గొప్ప చైతన్యం తీసుకురావడానికి ఇలాంటి కార్యక్రమాలను శ్రీ సరస్వతి విద్యాపీఠం నిర్వహించడం గర్వకారణం అని వక్తలు అభివర్ణించారు. మరోవైపు సప్త శక్తి సంగం అధ్యక్షురాలు నీరజబాల్ రెడ్డి మాట్లాడుతూ .. మహిళా లోకంలో చైతన్యం పెంచే దిశగా సప్త శక్తి సంగం అనే పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఇప్పటివరకు 76 లక్షల మంది మహిళలు నాయకత్వ లక్షణాలు పెంపొందించే దిశగా ఈ కార్యక్రమాలను నిర్వహించినట్లుగా పేర్కొన్నారు. మహిళల చైతన్యం కోసం సప్తశక్తి సంగం విద్యా భారతి సరస్వతి విద్యాపీఠం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. అనంతరం వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల ప్రధాన ఆచార్యురాలు విజయ లక్ష్మి, మరియు మాతృ మండల సభ్యులు, ఆచార్య బృందం, ఉన్నారు.